RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి114 పేజీలు 04 బుధవారం08 అక్టోబర్2025



# భారీ సబ్సిడీతో లోన్లు

మన సాక్షి గొంతుక డెస్క్ ఏపీలోని డ్వాక్రా మహిళల వ్యాపారాలకు ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందిస్తోంది.డ్వాక్రా మహిళల స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు భారీ సబ్సిడీలతో కూడిన రుణాలను అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలను అమలు చేయాలని నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళలకు జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో 'వెలుగు"పశుసంవర్ధకశాఖ'లు సంయుక్తంగా లబ్ధిదారులను గుర్తిస్తున్నాయి.డ్వాక్రా సంఘాల సభ్యులతో గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ఆసక్తి ఉన్న వారిని ఎంపిక చేయనుంది. ఎంపికైన వారికి పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్త్రీనిధి వంటి పథకాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు

# రైతులు

## అధైర్యపడొద్దు

మన సాక్షి గొంతుక డెస్క్ పత్తి రైతుల కు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి భరోసా కల్పించారు.అన్నదాతలు తక్కువ ధరకు పత్తిని బయట అమ్మవద్దని.. ఆలస్యమైన సీసీఐ పత్తిని కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు. పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి పంటని అమ్మాలని సూచించారు. 12 శాతం కంటే తక్కువ తేమ ఉన్న కాటన్ కార్పొరేషన్ కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.





## అభ్యర్థి రేసులో లేను....

మన సాక్షి గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి రేసులో తాను లేనని మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ స్పష్టం చేశారు. టికెట్ కోసం తాను ఎవరినీ అడగలేదని, అధిష్ఠానమే అభ్యర్థిని నిర్ణయిస్తుందని తెలిపారు.టికెట్ ఇచ్చినా, ఇవ్వకపోయినా కాంగ్రెస్ గెలుపు కోసం పనిచేస్తానని పేర్కొన్నారు



## పొన్నం క్షమాపణలు చెప్పాలి

మన సాక్షి గొంతుక డెస్క్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే క్షమాపణలు చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.

## ఆత్మగౌరవాన్ని అమ్ముకున్న కమల్





మన సాక్షి గొంతుక డెస్క్ ఒకే ఒక్క రాజ్యసభ సీటు కోసం కమల్ తన ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నాడు.కానీ ఇప్పుడు ఆయన అధికార డీఎంకే పార్టీకి మద్దతుగా నిలబడటం, తన విలువలను తానే తుడిచిపెట్టుకోవడమే' అని అన్నారు.

## ధాన్యం దిగుబడిలో తెలంగాణ రికార్డ్



మన సాక్షి గొంతుక డెస్క్ ధాన్యం దిగుబడిలో తెలంగాణ దేశంలోనే సరికొత్త రికార్డు సృష్టించబోతోందని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వానాకాలం సీజన్‌లో 148 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉంటుందని తెలిపారు. వానాకాలం ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాల శాఖ కేంద్ర కార్యాలయంలో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు.

## రాష్ట్రంలో ఇప్పుడు కల్తీ లిక్కర్ మాఫియా

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఇప్పుడు కల్తీ లిక్కర్ మాఫియా నడుస్తోందిఅని వైఎస్ జగన్ అన్నారు. దీనికోసం ప్రభుత్వ దుకాణాలను మూసేశారు.. చంద్రబాబు, ఆయనకు సంబంధించిన మాఫియాకు ప్రైవేటు దుకాణాలు అప్పగించారు. వేలం పాట నిర్వహించి.. బెల్టుషాపులు వారి మనుషులకే అప్పగించారు. వీళ్లందరికీ మళ్లీ పోలీసుల నుంచి ప్రొటెక్షన్. ఎమ్మెల్యేకు ఇంత, పోలీసులకు ఇంత, పైనున్న పెదబాబుకు ఇంత, చినబాబుకు ఇంత అని పంచుకుంటున్నారు. డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మొత్తం చేతుల్లోకి తీసుకున్నారు. ఆ తర్వాత ఇప్పుడు ఇల్లీగల్‌గా ఆదాయాలు పెంచుకోవడానికి తెరలేపారు. వీరికి సంబంధించిన షాపుల నుంచి తమకు కావాల్సిన వారికి మాత్రమే ఆర్డర్లు ఇస్తున్నారు, ఇదోరకం మాఫియా



# సింగరేణి కార్మికులపై ఐటీ గుండె దడ అనిపిస్తుంది





మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖని కోల్ మైన్స్ ఏరియా.లాభాల వాటా, దసరా అడ్వాన్స్, దీపావళి బోనస్ వచ్చినా నిరాశే సింగరేణి కార్మికులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను కనబరు స్తున్నాయి. ప్రాణాలను పణంగా పెట్టి చెమ టోడ్చి పనిచేస్తున్నా జాలి, దయ లేకుండా ప్రవరిస్తున్నాయి. ఫలితంగా కార్మికులకు కేంద్రం విధిస్తున్న ఐటీ గుదిబండలా మారింది. ఏసీ గదుల్లో పనిచేసే ఉద్యోగు లను ఏ విధంగా పరిగణిస్తున్నారో.. నేలమ్మ ఒడిలో దుబ్బ, ధూళి బుక్కి ప్రతి నిమిషం ప్రాణాలకు తెగించి పనిచేసే కార్మికులపైనా అదే రీతిన పన్ను విధిస్తున్నాయి. సింగరేణి కార్మికుల కష్టాలను, కన్నీళ్లను గుర్తించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధి కారంలోకి వచ్చిన వెంటనే 2014లో ఐటీ మినహాయింపు ఇవ్వాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ ఇప్పటికీ ఆ ప్రభుత్వం చలించలేదు. బొగ్గుగనులు విస్త రించి ఉన్న రాష్ట్రాల్లోనే ఏ కాంగ్రెస్, బీజేపీ పాలకులు ఆ ఆలోచనే చేయలేదు. పార్ల మెంటులోనూ చర్చించలేదు. తీర్మానానికి ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రయ త్నించలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, సింగరేణి యాజమాన్యం, జాతీయ కార్మిక సంఘాల నిర్లక్ష్యం సింగరేణి కార్మికుల కడుపు కొడుతున్నది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు ఐటీ మిన హాయింపు ఇచ్చేందుకు కృషి చేయాలని కార్మికులు, కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.అసలు జీతంలోనే ఆదాయ పన్ను కోత.. 12 నెలలు పనిచేస్తే 9నెలల జీతమే ఇంటికి లబోదిబోమంటున్న సింగరేణి కార్మికులు 2014లోనే అసెంబ్లీలో కేసీఆర్ ప్రభుత్వం తీర్మానం చేసి వంపినా స్పందించని కేంద్రం ఎన్నికల హామీ ఇచ్చి మరిచిన కాంగ్రెస్ సర్కార్ చోద్యం చూస్తున్న జాతీయ కార్మిక సంఘాలుపన్నెండు నెలలు పనిచేస్తే తొమ్మిది –మిర్యాల రాజిరెడ్డి, టీబీజీకేఎస్ అధ్యక్షుడువెయ్యి కోట్ల పన్ను చెల్లిస్తున్న కార్మికులు.. సింగరేణి కార్మికులు ఏటా సుమారువెయ్యి కోట్ల ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారు. కార్మికుల కష్టం ప్రభుత్వాల ఖజానాల్లోకి వెళ్తు న్నది. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న వారి శ్రమ వృథా అవుతున్నది. 2025 నూతన బడ్జె ట్లో ఆదాయపు పన్ను స్లాబులు పెరిగి, దాదాపు రూ.500 కోట్లు మినహాయింపు లభించిన్నప్పటికీ అది పెద్దగా కార్మికుల్లో ఆనందాన్ని మిగల్చలేదు. కార్మికుల ఆదా యంపై పన్ను కోత విధింపును కార్మికులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. సింగరేణిలో 40 వేల మంది రెగ్యులర్ కార్మికులు పనిచేస్తుం డగా, వారిలో 15 వేల మంది సీనియర్ కార్మి కులు అధిక గ్రేడ్కు చెందిన వారే ఉన్నారు. విభిన్న గ్రేడ్లలో చిన్న మొత్తానికి (రూ.12 లక్షల ఆదాయం వరకూ) వచ్చే కార్మికులకు పన్ను మినహాయింపులు లభిస్తున్నప్పటికీ, వార్షిక ఆదాయం రూ.12 లక్షలకు మించి ఉన్న వారిపై పన్ను ప్రభావం పడక తప్పడం లేదు. ఏడాదికి రూ.2 లక్షలు నుంచి రూ.4 లక్షలు వరకు ఐటీ కింద సింగరేణి కార్మికులు కట్టాల్సి వస్తున్నది. ప్రధానంగా బోనస్, లాభాల వాటా, నెలవారీ వేతనాలు కలిపి సీని యర్ కార్మికులకు దాదాపు రూ.20 లక్షల వరకు వార్షిక ఆదాయం లభిస్తున్నది. దీంతో ఐటీ అత్యధికంగా పడుతున్నది. ప్రధానంగా 2025 నూతన స్లాబ్ల నేపథ్యంలో సగటు ఆదాయంలో ఉన్న కార్మికులకు మినహా యింపు లభిస్తే, అధిక ఆదాయం ఉన్న వారికి మాత్రం పెద్దగా ప్రయోజనం కలగడం లేదు. ఒక్కో కార్మికుడికి ఐటీ కోత 20 శాతం నుంచి 30 శాతం ఏరియర్స్, బోనస్ వంటి అదనపు ఆదాయంపై పన్ను పడింది. అందుకే



# ఓట్ చోరీపై తెలంగాణ కాంగ్రెస్ కదం..

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని అమీర్పేట్ గ్రామంలో... సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఏఐసిసి మీనాక్షి నటరాజన్ ఆదేశాల మేరకు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ( కేఎల్ఆర్ ) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం అమీర్పేట్ గ్రామం లో ఓట్ చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య గ్రామ శాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..– ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాలకు సంబంధిత అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.తొలగించిన అర్హుల ఓట్ల నమోదు, ఎలక్షన్ నోటిఫికేషన్ కు ముందే ఫోటోలతో కూడిన ఓటర్ లిస్ట్ ను బహిరంగపరచాలని డిమాండ్ చేస్తుంది.బీజేపీ చేస్తున అక్రమా ఓట్ చోరిపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ యుద్ధం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కడల భాస్కర్ మాజీ వార్డ్ మెంబర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,సంభ మల్లేష్ మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు, గ్రామ నాయకులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెజె ప్రసాద్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు వర్కల రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బాలకృష్ణ, డప్పు నరసింహ ,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,మరియు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు...





## సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రధాన రహదారికి శాశ్వత పరిష్కారం చూపండి

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని ప్రసిద్ధిగాంచిన సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి గత నెల రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు రోడ్డు మార్గం పూర్తిగా మునిగిపోవడంతో భక్తులు ఆలయానికి వెళ్లే మార్గంలో అనేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకొని ఈరోజు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్థానిక బిజెపి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రధాన రహదారిని సందర్శించారు. ఈ సందర్భంగా భక్తులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం తర్వాత అత్యంత ప్రసిద్ధిగాంచిన ఆలయంగా సూర్యగిరి ఎల్లమ్మ తల్లి ఆలయం అని పేర్కొన్నారు మరి అలాంటి ఆలయానికి సరైనటువంటి ప్రధాన రహదారి లేకపోవడం...ఉన్న రహదారి కూడా భారీ వర్షాలకు మునిగిపోవడం వల్ల భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎండోమెంట్ గాని ప్రభుత్వం గాని స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గాని హిందువుల సమస్యలు పట్టించుకోరా అని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా హిందూ ఆలయాల సమస్యలను పట్టించుకోవట్లేదని కేవలం ఒక వర్గం మెప్పుకోసం హిందువులపై వివక్ష చూపుతున్నారని ఆగ్రహించారు. వెంటనే ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని డబుల్ లైన్ రోడ్డుగా నూతనంగా నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బిఆర్ఎస్ హయాంలో సబితా ఇంద్రా రెడ్డి ఓఆర్ఆర్ నుండి ఆలయం వరకు 100 ఫీట్ల రోడ్డును నిర్మిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హిందువులకు ఇచ్చిన హామీలు మర్చిపోతారు కానీ జల్పల్లి మున్సిపాలిటీ లో ఒక వర్గానికి ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని పనులు పూర్తి చేశారని మరి హిందువులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక చెరువులను నాడు సబితా ఇంద్రారెడ్డి అనుచరులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జాలు చేశారని వాటిపై నేటికీ హైడ్రా అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజు గౌడ్, మాజీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మాజీ ఫ్లోర్ లీడర్ శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు కాంటెకర్ మధుమోహన్, బోధ యాదగిరి రెడ్డి, రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బాకీ విలాస్, బిజెపి సీనియర్ నాయకులు తలారి శ్రీను, శ్రీనివాస్ నాయక్, స్వామి గౌడ్, రవి నాయక్, శ్రీశైలం యాదవ్, మహేష్ బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## యువత రాజకీయాలలోకి రావాలి..

## బిజెపి పార్టీలో భారీ చేరికలు





(మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్, ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్, ఆధ్వర్యంలో... బిజెపి పార్టీకి మద్దతుగా.. స్థానిక సంస్థలు గెలిపే లక్ష్యంగా.. పార్టీ కోసం పని చేస్తామని స్వచ్ఛందంగా.. బిజెపి పార్టీలోకి యువత పెద్ద ఎత్తున పార్టీలోకి రావడం జరిగింది.. ప్రతి ఒక్కరికి బిజెపి కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్,



## సమాచార హక్కు చట్టం కార్యదర్శి భారతి లక్పతి నాయక్ కు సన్మానం

మనస్సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు తిరుమలగిరి (సాగర్): రాష్ట్ర సమాచార హక్కు చట్టం కార్యదర్శి భారతి లక్పతి నాయక్ లను దసరా పండుగ సందర్భంగా తిరుమలగిరి సాగర్ మండలంలోని రంగుడ్ల గ్రామంలో బంధువుల ఇంటికి రాగ శనివారం వారిని కాంగ్రెస్ పార్టీ హాలియా పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు





# ప్రజాస్వామ్యానికి దొంగఓట్లు గొడ్డలి పెట్టు: కేఎల్ఆర్

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 7:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారంలో కేఎల్ఆర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ కు అనుకూలంగా ఉన్న కొన్ని వర్గాల ఓట్లను బీజేపీ ఎఈసీ తొలగిస్తూ... కుట్రలకు పాల్పడుతున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు.కందుకూర్ మండలం ఆకులమైలారంలో ఓట్ల చోరీపై సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎల్ఆర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కేంద్ర సర్కార్ బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజ్యాంగంపై దాడి చేయటం ఎఈసీతో కుమ్మక్కు అయి అర్హుల ఓట్లను తొలగిస్తున్నారని లక్ష్మారెడ్డి మండిపడ్డారు.అంబేద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కులం, మతం ఆధారంగా ఓట్లను తొలగిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్నట్లు కేఎల్ఆర్ గుర్తు చేశారు.బీఆర్ఎస్ హయాంలో జల్ పల్లి మున్సిపాలిటీలో వేలాది దొంగఓట్లు నమోదు చేశారని కిచ్చెన్న ఆరోపించారు.అర్హుల ఓట్లు తొలగించినా... బయట వ్యక్తుల ఓట్లు నమోదు చేసినా... ఉద్యమించాలని మహేశ్వరం నియోజకవర్గం పిలుపునిచ్చారు.రిర్వేషన్లు, రాజ్యాంగాన్ని అంతం చేయాలని బీజేపీ చూస్తుందని కేఎల్ఆర్ విమర్శించారు. ప్రతీ బూత్ స్థాయిలో వంద సంతకాలు పెట్టించి ఈసీకి నిరసన తెలపాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ ఆధ్వర్యంలో పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఈకార్యక్రమంలో కందుకూరు, మహేశ్వరం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం నాయకురాళ్లు పాల్గొన్నారు.




# సుప్రీంకోర్టు జడ్జి పై దాడిని ఖండిస్తున్నాం..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 7 హైదరాబాద్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు నేరేడుచర్లలో సిపిఐ అనుబంధ ప్రజా సంఘాలైన ఏఐవైఎఫ్ దళితుల హక్కుల పోరాట సమితి బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ..సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ పై దాడి చేయడమేనని, మన దేశ ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని,మన రాజ్యాంగం పై దాడి చేయడమేనని ఇలాంటి దుశ్చర్యకు పాల్పడ్డ ఆర్ఎస్ఎస్ కార్యకర్త కిషోర్ రాకేష్ పై తీవ్ర చర్యలు తీసుకోవాలని, ఆయన డిమాండ్ చేశారు.ఏదైనా తప్పు మాట్లాడితే న్యాయపరమైన. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప భౌతిక దాడులకు దిగటం అది కోర్టు హాల్లోనే సాక్షాత్తు భారత ప్రధాన న్యాయమూర్తి పైన దాడి చేయడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ దళిత హక్కుల పోరాట సమితి పట్టణ అధ్యక్షుడు చందమళ్ళ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక కోసం ఎం సి ఎం సి కమిటీ ఏర్పాటు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 7 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం మొత్తం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో జిహెచ్ఎంసి కమిషనర్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్ వి కర్ణన్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ మంగళవారం ఏర్పాటు చేశారు. ఎం సి ఎం సి కమిటీ ఎన్నికల ప్రచారంలో ప్రచురితమయ్యే వివిధ వార్త పేపర్ల ప్రకటనలు వాటికి చెల్లింపు చేసే విధానం వార్తలపై ఈ కమిటీ పర్యవేక్షణ చేయనుందని జిహెచ్ఎంసి కమిషనర్ తెలిపారు. కర్ణన్ కమిటీ చైర్మన్ గా పి ఆర్ ఓ మామిండ్ల దశరథం మెంబర్ మరియు సెక్రటరీగా ఉంటారని ఆయన తెలిపారు. కమిటీ ఎన్నికల పారదర్శకత మీడియా సమన్వయానికి సంబంధించి ఈ కమిటీ సహకరిస్తుందని ఆయన తెలిపారు. అలాగే ఎన్నికల ప్రకటన వచ్చిన తర్వాత వివిధ రాజకీయ పార్టీల్లో ఆందోళన ఉండటం సహజమే అయితే ఎన్నికలు నిర్వహించే అధికారులు మరియు సిబ్బంది కూడా ఆందోళన ఉంటుంది. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా విధులు సక్రమంగా నిర్వహించాలి లేకపోతే అధికారుల నుండి చివాట్లు తప్పవని అందుకే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు 5 వేల మంది ఉద్యోగులను నియమించారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎవరెవరు ఏమి పనులు చేయాలనేది వారికి ప్రత్యేక శిక్షణ ద్వారా వివరించారు.

## రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలి.



మన సాక్షి గొంతుక్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు చింతకాని మండల నాయకులతో సమావేశం అయ్యారు.స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని,అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు.స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు,రైతు నాయకులు మంకేన రమేష్,మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్,రైతు నాయకులు గడ్డం శ్రీను,సొసైటీ చైర్మన్ తాత ప్రసాద్,సర్పంచుల సంఘం అధ్యక్షులు కన్నెబోయిన కుటుంబరావు,యువజన నాయకులు పిన్నెల్లి శ్రీనివాస్, సామినేని అప్పారావు,మాజీ సర్పంచ్ చట్ల సురేష్,యువజన నాయకులు కోపూరి నవీన్, నమవరం మాజీ సర్పంచ్ కొండలు, తిరుమలాపురం మాజీ సర్పంచ్ బండి రామారావు,మైనార్టీ నాయకులు శిలార్,కొదుమూరు పార్టీ నాయకులు బొగ్గవరపు రాంబాబు,ప్రొద్దుటూరు గ్రామశాఖ అధ్యక్షులు రంగారావు,లచ్చగూడెం గ్రామశాఖ గురిజాల కృష్ణయ్య తదితర చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నూతన గృహప్రవేశ వేడుకలలో విషాదం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 7 హైదరాబాద్ ఎస్ ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సనత్ నగర్ ఉదయ నగర్ కాలనీలో మంగళవారం నూతన గృహ ప్రవేశ వేడుకలలో విషాదం చోటుచేసుకుంది. ఎస్ ఆర్ నగర్ సిఐ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం టెర్రస్ పై ఆడుకుంటున్న గృహప్రవేశ వేడుకలలో శ్రీరాములు కుమార్తె ప్రణవి 7 సంవత్సరాలు వయసు ఉంటుందని తన బంధువు వెంకటస్వామి గృహప్రవేశానికి సంబంధించి డెకరేషన్ లైట్ల కరెంటు తీగలు తగిలి విద్యుత్ షాక్ కు గురైంది ఆసుపత్రికి నిర్వాహకులు తరలించే లోపే బాలిక మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించినట్లు సీఐ శ్రీనాథ్ రెడ్డి మీడియాకు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు



# నగర వ్యాప్తంగా 8 లక్షల రేషన్ కార్డులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక అక్టోబర్ 7 హైదరాబాద్ నగరవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీకి విశేష స్పందన లభిస్తుంది. ఇప్పటివరకు 1,62,575 కొత్త రేషన్ కార్డులను అధికారులు జారీ చేసినట్లు తెలియజేశారు. గతంలో హైదరాబాద్ నగర వ్యాప్తంగా కేవలం 6,39 451 రేషన్ కార్డులు ఉండగా రేవంత్ రెడ్డి సర్కార్ కొత్త కార్డులు మంజూరు చేసిన తర్వాత ఏకంగా ఎనిమిది లక్షలకు పైగా కార్డుల సంఖ్య చేరుకుంది ప్రస్తుతం నగరవ్యాప్తంగా 8.02.026 రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులు తెలియజేశారు. రేషన్ కార్డుల సంఖ్య పెరగడంతో త్వరలో నగరవ్యాప్తంగా రేషన్ షాపులు పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# లిడ్ క్యాపు స్థలంలో లెదర్ పార్కు నిర్మించాలి.



మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మున్సిపాలిటీ లో ఉన్నటువంటి మడుపల్లి,తాళ్లూరు మార్గం మధ్యలో ఉన్నటువంటి సర్వే నెంబర్ 701 లో 28 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని లెదర్ పార్కు కోసం 2002లో అప్పటి ఉమ్మడి ఏపీ ఆంధ్ర ప్రభుత్వం కేటాయించింది.సర్వే అనంతరం 2003లో లిడ్ క్యాప్ కు స్థలం అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.అప్పటి జిల్లా కలెక్టర్ అరవిందు కుమార్ ఆదేశాల మేరకు సంఘ సభ్యుల వాటా ధనముగా బ్యాంకు ఖాతాలో 15 లక్షలు జమ చేశారు.జిల్లా పరిశ్రమల శాఖలో అంబేద్కర్ లెదర్ ఇండస్ట్రియల్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ పేరుతో సంఘాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. లెదర్ పార్కు సహకారం అయితే మధిర మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో చర్మ కార్మికులకు చెప్పులు కుట్టే చర్మ కార్మికులకు, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి.గతంలో కూడా సంబంధిత అధికారులతో తెలియజేయడం జరిగింది.ఇప్పటికైనా చర్మ కార్మికులను ప్రభుత్వం గుర్తించి లిడ్ క్యాంప్ స్థలంలో లెదర్ పార్క్ నిర్మించాలని మేకల రాజా మాదిగ తెలియజేశారు



## చేగుంట సొసైటీ చైర్మన్ ను సన్మానించిన మెడికల్ అసోసియేషన్ సభ్యులు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 7 మెడికల్ అసోసియేషన్ సభ్యులు అయిత రఘురాములు చేగుంట సహకార సంఘం అధ్యక్షులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైనందున సన్మానించిన మెడికల్ అసోసియేషన్ సభ్యులు. చేగుంట మండలం, చేగుంట, నార్సింగి, చిన్న శంకరంపేట్ ఉమ్మడి మండలాల మెడికల్ అసోసియేషన్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మరియు మెదక్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు తొడుపునూరి రాజు ఆదేశాల మేరకు ఉమ్మడి మెడికల్ అసోసియేషన్ సభ్యులు మరియు చేగుంట సహకార సంఘం ( సొసైటీ) అధ్యక్షులుగా రెండవసారి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అయిత రఘురాములు ను మంగళవారం రోజు చేగుంట లోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేగుంట మెడికల్ ఏరియా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గోపాల్, డాక్టర్ రమేష్, కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, సత్యం, ఆంజనేయులు, శ్రీనివాస్, మధు, లక్ష్మణ్, ప్రకాష్, అఖిల్, భాస్కర్, రమేష్, రమణ, మధు, బొమ్మ కృష్ణమూర్తి, సోమరాజు, శేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ మున్సిపాలిటీలో అధికారుల సమీక్షా సమావేశం




మన సాక్షి గొంతుక, శంషాబాద్:శంషాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని కమిషనర్ (%ఖీూజ%) అధ్యక్షత వహించారు.సమావేశంలో మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ, వ్యాపార అనుమతుల జారీ, జనన%-%మరణ ధృవపత్రాల జారీ, భూముల నియమిత పద్ధతిలో నమోదు, భవన నిర్మాణ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై చర్యలు, ప్రకటనల నియంత్రణ, పన్నుల వసూళ్లు, కోర్టు వ్యవహారాలు, కొత్త సంఘాల ఏర్పాటు, లక్ష్యాల సాధన వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు.అలాగే వీధి వ్యాపారుల నియంత్రణ విధానం, ఆస్తి పన్నుల వసూళ్లు, పన్ను నమోదు లేని మరియు తక్కువగా నమోదైన ఆస్తులపై పన్ను విధింపు, భూసమాచార ధృవీకరణ పనులు, అభివృద్ధి విభాగానికి సంబంధించిన పనుల పురోగతి, కొత్త పనుల ప్రతిపాదనలు, వీధి దీపాల మరమ్మతులు, సంరక్షణ తదితర అంశాలను కూడా సమీక్షించారు.వనమహోత్సవం సందర్భంగా లక్ష్యాల ప్రకారం మొక్కలు నాటడం, వాటి సంరక్షణను నిర్లక్ష్యం చేయకూడదని కమిషనర్ అధికారులకు సూచించారు. ప్రతి విభాగం సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పన్నుల వసూళ్లలో, పారిశుద్ధ్యంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపరాదని హెచ్చరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన పరిసరాలను కల్పించడం, పన్నుల వసూళ్లలో పూర్తి పారదర్శకత పాటించడం తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రజా సేవల పట్ల నిబద్ధతతో పని చేస్తామని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి కృషి చేస్తామని వారు అన్నారు.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

షాద్ నగర్. మన సాక్షి హైదరాబాద్:సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై కోర్టు హాలులో జరిగిన దాడి ప్రయత్నాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ సంఘటన దేశ ప్రజాస్వామ్య విలువలకు, న్యాయవ్యవస్థ గౌరవానికి విఘాతం కలిగించే అత్యంత దుర్మార్గమైన చర్యగా పార్టీ పేర్కొంది.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, “న్యాయవ్యవస్థ స్వతంత్రతను, భద్రతను కాపాడటం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య కర్తవ్యమని” అన్నారు. ఘటనపై తక్షణ విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ“సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి ప్రయత్నం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి చేసినట్టే. ఇది న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీయాలన్న కుట్ర ప్రయత్నం. అలాంటి చర్యలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు. న్యాయవ్యవస్థ భద్రతకు, రాజ్యాంగ పరిరక్షణకు మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాము,” అన్నారు.అలాగే ఆయన మరింతగా మాట్లాడుతూ“ఈ సంఘటనను రాజకీయ కోణంలోకి లాగడం అత్యంత దురుద్దేశపూరిత చర్య. బీజేపీ ఎప్పటికీ న్యాయవ్యవస్థ స్వతంత్రతను గౌరవిస్తుంది.న్యాయమూర్తుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తగిన చర్యలు ప్రారంభించింది,” అని తెలిపారు.బీజేపీ వర్గాలు ఈ సంఘటనను ఖండిస్తూ, దేశ న్యాయవ్యవస్థ పట్ల తమ పూర్తి మద్దతును ప్రకటించాయి.





# సోమారం నివాసికి డాక్టరేట్ ప్రదానం...

మన సాక్షి గొంతుక /తోరూర్ అక్టోబర్ 7.తొర్రూరు మండలం సోమవారం గ్రామ నివాసి గద్దల అనిల్ కడుపేద కుటుంబంలో పుట్టి పెరిగి, ఎన్ని సమస్యలు ఎదురైనా చదువును విడిచిపెట్టకుండా డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుంచి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి చేతుల మీదుగా పీహెచ్డీ తెలుగు విభాగంలో డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. అనిల్ సోమారం గ్రామంలో 1వ తరగతి నుంచి 4వ తరగతి వరకు, తొర్రూరు శారద హైస్కూల్లో 5, 6 తరగతులు, 10వ తరగతి కొండాపూర్‌లో పూర్తి చేశాడు. ఆ తరువాత ఇంటర్మీడియట్ సిఇసి(%జ.జు.జ%) విద్యను ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ జేఏసీ %ూ్రూూఔ=జీజ% నర్సంపేటలో పూర్తి చేసుకొని- డిగ్రీ బి ఏ హెచ్ టి పి( %దీ.ూ. ఎ.ూ్రూ%) విద్యను నిజాం కళాశాలలోను, ఎం.ఏ. తెలుగు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, టి.పి.టి. విద్యను నంద్యాల, ఎం.ఫిల్. విద్యను మద్రాసు విశ్వవిద్యాలయంలో పూర్తి చేశాడు. సరబాదముఖ్యప్రాణ్ రావు రచనలు - సమగ్ర పరిశీలన పేరుతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డా. రజనీ గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథం సమర్పించి డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. అంతటితో ఆగకుండా తాను చదివిన చదువు నలుగురికి ఉపయోగపడేలా నిజామాబాదులో ఉన్న రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నౌలెడ్జి టెక్నాలజీస్ (%=+ఖఖు దీూూూ=%)లో గెస్ట్ ఫ్యాకల్టీగా పని చేస్తున్నాడు. ఈ సందర్భంగా సోమారం గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, బంధుమిత్రులు, ఫ్రెండ్స్ శు భాకాంక్షలు తెలియ చేశారు.



# సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం

అక్టోబర్ 7 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం వంటిపెంటి గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది,ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండి అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా కమ్యూనిస్టు పార్టీల పోరాట ఫలితంగానే వచ్చిందని,అనేక హక్కులు చట్టాలు సాధించుకోవడం జరిగిందని నేటి ప్రభుత్వాలు వాటి అమలను సంపూర్ణంగా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతూ సమస్యల వలయంలోకి నెట్టడం జరుగుతుందని, స్థానికంగా గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని, పెన్షన్లు లేక రైతుబంధు అమలుగాక రుణమాఫీ అమలు కాకుండా సమస్యలు ఎదుర్కొంటున్నారు,స్థానికంగా జరుగుతున్న సర్పంచి ఎంపీటీసీ జెడ్పిటిసి వార్డ్ మెంబర్లు ఎన్నికలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని,ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేని పార్టీలను ఎండగట్టాలని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వేముల బిక్షం, గుణమైన స్వామి,తుమ్మల సత్యనారాయణ రెడ్డి,నాయిని కృష్ణారెడ్డి,నాయిని రామ్ రెడ్డి, చెరుకు మల్లేశం,మల్లెల శ్రీశైలం,తుమ్మలగూడెం యాదయ్య,భాషాబోయిన రాములు,కందడి వెంకటరెడ్డి, పొనగాని బిక్షపతి,రేసు యాదిరెడ్డి,ఏ నాగయ్య, ఎరుకల పాపయ్య తదితరులు పాల్గొన్నారు



## 1089 టోల్ ఫ్రీ నెంబర్ జాతీయస్థాయి
# 24 గంటలు అందుబాటులో

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రం లో మంగళవారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో చైల్డ్ హెల్ లైన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించరు.ఇందులో భాగంగా చైల్డ్ హెల్ప లైన్ అధికారి సామల రాజేశం మాట్లాడుతూ చైల్డ్ హెల్ప్ లైన్ అనేది ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 1098 సున్నా నుండి 18 సంవత్రాలలోపు బాల బాలికల సమస్యలపై పనిచేస్తుందని చెప్పడం జరిగిందిఅలాగే బాల్య వివాహ నిరోధక చట్టం 2006, ఫోక్సొ చట్ట 2012 బాల కార్మికుల నిషేధ చట్టం 1986 చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది చైల్డ్ హెల్ప్లైన్ 1098 టోల్ ఫ్రీ నెంబర్ జాతీయస్థాయిలో 24 గంటలు అంబాటులో ఉండి పిల్లల రక్షణ సంరక్షణ కొరకు పని చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది అలాగే అమ్మాయిలకు 18 సంవత్సరాలు పైబడిన తర్వాత అబ్బాయిలకు 21 సంవత్సరం నిండిన తర్వాత పెళ్లి చేయాలని సూచించడం జరిగింది ఒకవేళ తక్కువ వయసు ఉన్నటువంటి పిల్లలకి పెళ్లి చేసినట్లయితే శారీరక సమస్యలు మానసిక సమస్యలు వస్తాయని సూచించడం జరిగింది. అందువల్ల బాల్య వివాహాలు చేయరాదని చెప్పడం జరిగిందిపిల్లలను చట్ట ప్రకారం దత్తాత్త తీసుకోవాలని తెలిపారు.తధానంతరం బాల్య వివాహ నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయటం జరిగింది.ఈకార్యక్రమంలో డాక్టర్ హెల్త్ సూపెర్వైసోర్ ఏ ఎన్ యం లు ఆశ కార్యకర్తలు కేసు వర్కర్ శ్రీకాంత్, పాల్గొన్నారు

# భారత ప్రధాన న్యాయ మూర్తిపై మతోన్మాద దాడి...





మన సాక్షి గొంతుక /తొర్రూరు అక్టోబర్ 07.భారత దేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై రాకేష్ కిషోర్ అనే మతోన్మాద న్యాయవాది బూటు విసరడం అత్యంత హేయనీయమైన, దారుణమైన సంఘటనగా తొర్రూర్ బార్ అసోసియేషన్ ఖండించింది. మతోన్మాద న్యాయవాదిని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా తీవ్రంగా శిక్షించాలని తొర్రూర్ బార్ అసోసియేషన్ ముక్తకంఠంతో అన్నారు.ఈ నేపథ్యంలో, న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి కోర్టు ప్రాంగణం నుండి టీచర్స్ కాలనీ వరకు, తిరిగి కోర్టు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ..భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి అంటే భారత రాజ్యాంగంపై దాడి అంటూ ముక్తకంఠంతో నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇది కేవలం ఒక వ్యక్తి చర్య మాత్రమే కాదు, అతడి వెనుక మత ప్రేరేపిత అసాంఘిక శక్తులు ఉండి ఉంటాయని మేము భావిస్తున్నాం, అలాంటి శక్తులను గుర్తించి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి నీచకార్యాలకు సాహసించకుండా ఉండేలా ప్రభుత్వం న్యాయవ్యవస్థ తగిన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆర్కే ఘనపురం, జనరల్ సెక్రటరీ అశోక్ మైలపాక, ట్రెజరర్ మాదగాని నాగరాజు, న్యాయవాదులు ప్రవీణ్ రాజు, రఘురాం రెడ్డి, బానోత్ లాలు, బండపల్లి వెంకన్న, మధుసూదన్ వల్లపు, భాస్కర్ జెల్ల, ఎల్లేష్ మిడతపల్లి, శ్రీధర్ పెరుమాండ్ల, వెంకటేశ్వర్లు బాసిపంగు, గౌస్ తలారి, దరావత్ నాగేష్, తాటికొండ కృపావతి, చంద్రయ్య బసనబోయిన, ప్రవీణ్ యాసారపు, సంతోష్ గూగులోత్, కుమార్ బొర్రా, గురువేణు, రమేష్ బంగారు, రాజు గంధం మరియు క్లర్క్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా
# కలిసి ప్రసాదం అందజేత



మన సాక్షి గొంతుక రాజేంద్రనగర్, మైలార్దేవ్‌పల్లి:నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, అభివృద్ధి ప్రదాత, నిరంతర శ్రామికుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి టి. ప్రకాష్ గౌడ్‌ను మైలార్దేవ్‌పల్లిలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకున్న అనంతరం స్వామివారి ప్రసాదాన్ని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్‌కు శ్రీకాంత్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలకు శాంతి, అభివృద్ధి, సుభిక్షం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చూపిస్తున్న నిబద్ధతను శ్రీకాంత్ గౌడ్ కొనియాడారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేస్తున్న కృషిని ప్రజలు మెచ్చుకుంటున్నారు.







# పాస్ పోర్ట్ మిస్సింగ్

జగిత్యాల జిల్లా అక్టోబర్ 07 మన సాక్షిగొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)పెద్దపల్లి రూరల్ అప్పన్నపేట గ్రామానికి చెందిన దాడి అజయ్ తండ్రి వీరయ్య వయస్సు 30 సంవత్సరాలు అను అతను కుటుంబ పోషణ కోసంవిదేశాలకు వెళ్ళడానిక అప్పన్నపేట నుండి జగిత్యాల ఏజెంట్ఆఫిస్ కు బైక్ పైన వెళ్తుండగా బండి లో నుండి ఎక్స్ 6050135 నంబరుగల పాస్ పోర్ట్ పోవడం జరిగింది కావున ఎవరికైనా దొరికిన నా చిరునామాకు పంపగలరు తను బాదవప్తహృదయం తో తన బాధను చెప్పుకుంటు విలపించాడు

# గుండెపోటుతో యువకుడు మృతి



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం పాల్వాయి గ్రామంలో విషాద ఛాయలు వెలువత్తాయి. పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల జానయ్య పెద్ద కుమారుడు అందుగుల గణేష్ సోమవారం రాత్రి పది గంటల సమయంలో గుండెపోటుతో మరణించడం జరిగింది. గణేష్ తండ్రి చిన్ననాటి నుండి కూలి పనులు చేస్తూ జీవనం గడిపేవారు. తమ లాగా తమ పిల్లలు ఉండకూడదని ఉద్దేశంతో కష్టపడుతూ పిల్లలను ప్రయోజకులుగా చేయాలని వారి చదువుల కొరకు చాలా కృషి చేసేవాడు. ఈ యువకుడు ఇటీవల సర్వేయర్ జాబ్ లో సెలెక్ట్ అయి ట్రైనింగ్ కూడా పూర్తి చేసుకున్నాడు. జానయ్య చిన్న కుమారుడు కూడా ఇటువల ఎంబీబీఎస్ చదువుటకు గవర్నమెంట్ కోట కింద సెలక్ట్ కావడం జరిగింది. తమ పిల్లలు గొప్పగా ఎదుగుతున్నారన్న సమయంలో ఇలాంటి విషాదం జరగడంతో కుటుంబ సభ్యులు అందరూ కన్నీరుమున్నీరు అయ్యారు.

# వాల్మీకి మహర్షికి-కొమరం భీమ్ కు నివాళి




అక్టోబర్ 7 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి అలాగే కొమరం భీమ్ వర్ధంతి పురస్కరించుకుని వారి చిత్రపటాలకి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జె.రాములు నాయక్, సూపరింటెంట్ లోకేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయి



మన సాక్షిగొంతుక న్యూస్ బచ్చన్నపేట మండలం గతంలో పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలోఎన్నో నిరంకుశ నియంతృత్వ ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించినటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పి ప్రజలు కోరి కోరి ఎన్నుకున్న ప్రజాపాలనా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంలో గౌరవనీయులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో మరియు ఈ ప్రాంత అభివృద్ధి ప్రదాత కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో జనగామ నియోజకవర్గ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎలక్షన్ ఏదైనా కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా ఉంటుందని టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్ పేర్కొన్నారు. ప్రజలందరూ కూడా టిఆర్ఎస్ ,బిజెపి పార్టీల కపట ప్రేమకు మోసపూరిత మాటలను నమ్మవద్దని వాళ్ళు ఎన్ని విధాలుగా ప్రలోభపెట్టిన చివరికి కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని అభివృద్ధిని కొనసాగించాలని వారు తెలియజేశారు.

# సనాతన ధర్మం పేరుతో న్యాయవ్యవస్థపై దాడి భారత ప్రజాస్వామ్యానికి ఎదురుదెబ్బ!



మన సాక్షి వంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ కేంద్రం బిఆర్ అంబేద్కర్ జగ్జీవన్ రావు విగ్రహాల వద్ద సుప్రీంకోర్టు న్యాయమూర్తి బిఆర్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా స్వేరోస్ మధిర నియోజకవర్గ అధ్యక్షులు సోమపొంగు శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో శ్యాంసుందర్ మాట్లాడుతూ భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీమ్ కోర్టు ప్రాంగణంలో ఈనెల 6న జరిగిన ఘోర సంఘటనలో ఒక లాయర్ సనాతన ధర్మం పేరుతో భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి.ఆర్. గవాయ్ గారిపై దాడి చేయడానికి ప్రయత్నించడాన్ని స్వేరోస్ నెట్వర్క్ తీవ్రంగా ఖండిస్తుంది.ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపైనే కాదు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ యొక్క మూలస్తంభాలపై,రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా భావిస్తున్నాము.లాయర్ రాకేష్ కిశోర్ అనే వ్యక్తి సనాతన ధర్మం అవమానించబడింది అనే పేరుతో షూ విసిరిన ఘటన మరియు తన చర్యకు దేవుడే ప్రేరణ అని చెప్పిన వాఖ్యాలు భారత సమాజంలో విస్తరిస్తున్న తప్పుడు మతపరమైన ప్రేరేపణలుగా భావిస్తున్నాము.ఇలాంటి హింసాత్మక చర్యలు మన దేశం గర్వపడే స్వేచ్ఛ సమానత్వం, సమన్యాయం,సౌభ్రతత్యం అనే రాజ్యాంగ విలువలపై నేరుగా దెబ్బతీస్తాయి.జ్ఞాన సైనికులుగా ప్రశ్నించాల్సిన సమయం ఇది.సనాతన ధర్మం అంటే సుప్రీమ్ కోర్టు వంటి ఉన్నత సంస్థలపై దాడి చేయడమా?ఇది కేవలం న్యాయమూర్తిపైనే కాదు మన రాజ్యాంగ న్యాయవ్యవస్థ సార్వభౌమత్వంపై సవాలు.సనాతన ధర్మం అంటే ప్రజల హక్కులను కాపాడే వ్యవస్థలపై దాడి చేయడమా?న్యాయస్థానాలు ప్రజల న్యాయ హక్కుల రక్షకులు వాటిపై దాడి అంటే ప్రజలపై దాడి.సనాతన ధర్మం అంటే ప్రజలను మతపరంగా జాతిపరంగా విడదీసి దేశ ఐక్యతను ధ్వంసం చేయడమా? మతం,ధర్మం అనేవి ఐక్యతకు సాధనాలు,హింసకు కాదు.మన నమ్మకాలు మనిషిని విభజించకూడదు పరస్పర గౌరవం నేర్పించాలి.ఇటువంటి చర్యలు భారతదేశ లౌఖీకత్వానికి అవమానం మరియు భారతదేశ ప్రతిష్టను దెబ్బతీయడమే. సంఘటనపై రాష్ట్రవ్యాప్తంగా స్వేరోస్,స్వేరోస్ అనుబంధ సంఘాలు ఖండించాల్సిందిగా ఆదేశిస్తూ,అన్ని మండల కేంద్రాలలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలపాల్సిందిగా కోరుతున్నాం. దాడి చేసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.స్వేరోస్ మధిర నియోజకవర్గ అధ్యక్షులు సోమపొంగు శ్యామ్ సుందర్ ఈ కార్యక్రమంలో రాజేష్, ముస్తఫా,చెరుకుపల్లి కిరణ్ సంజయ్,సిద్దు,శ్రీనివాస్, సంజీవరావు,పాడిశాల వెంకన్న,గంధం వెంకటేశ్వర్లు, రాజేష్ కోలికపోగు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలి...

పసుమర్తి సీతారాములు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు,

మంగళపల్లి శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి

జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్...



మన సాక్షి గొంతుక / తోరూర్ అక్టోబర్ 7.తొర్రూరు మండలం పోలపల్లి, ఫతేపురం ఎంపిటిసి క్లస్టర్, మాటేడు ఎంపిటిసి క్లస్టర్, అమ్మాపురం ఎంపీటీసీ క్లస్టర్ గ్రామాల విస్తృతస్థాయి సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, తోరూర్ మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ లు పాల్గొని మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక బూటకపు హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీల పేరుతో ఓట్లు దండుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయకపోగా ప్రజల్ని, రైతులని, విద్యార్థులని, యువతను, నిరుద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇంటింటికి గ్యారెంటీ కార్డులు ఇచ్చి మాయ మాటలు చెప్పి తప్పుడు వాగ్దానాలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తానని బోగస్ మాటలు చెప్పి ప్రజల హక్కులకు భంగం కలిగిస్తూ పాలన కొనసాగిస్తుంది, ఇప్పటికైనా ప్రజలు వాస్తవాన్ని గమనించి కాంగ్రెస్ కి పార్టీ కి స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్ , పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, ఫ్యాక్స్ జనార్దన్ రాజు, తమ్మెర వీరభద్రరావు, మాజీ కో ఆప్షన్ ఎస్కే అంకుష్ కాలు, నాయక్, ఎంపిటిసి పరిధి ఇన్చార్జిలు కర్నే నాగరాజు, కడెం యాకయ్య,వీరారెడ్డి, దొనక ఉప్పలయ్య,పేర్ల జంపా,ధరావత్ జై సింగ్, మయూరి వెంకన్న, జయసింహారెడ్డి, నరసింహారెడ్డి, మాచర్ల వీరేష్,రాయిశెట్టి వెంకన్న, రవీందర్ రెడ్డి, బానోత్ రమేష్,పయ్యావుల రామ్మూర్తి, సముద్రాల శీను, కుమరారెడ్డి, గూడెల్లి మోహన్, ప్రతాప్ రెడ్డి, ధరావత్ రవి, గుంటుక వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం.

జగిత్యాల జిల్లా అక్టోబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)మాదిగలను అవమానించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి నుండి తొలగించాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది. జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్,ఆధ్వర్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఆదివారం రోజున హైదరాబాద్ లోని "జూబ్లీహిల్స్" లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరుస్తూ మాట్లాడడాన్ని ఖండిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు కాలయాపన చేయకుండా వెంటనే అడ్లూరి లక్ష్మణ్ ను అలాగే మాదిగలకు క్షమాపణ చెప్పాలీ నేను ఏడేలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మరింత ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీస్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,ఎంఎస్పీ జిల్లా



అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, మాజీ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు దుమల రాజ్ కుమార్ హుమెన్ రైట్స్ రాష్ట్ర నాయకులు నక్క గంగారం దుమల జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు,జిల్లా నాయకులు నక్క సతీష్,దుమల గంగాధర్, , నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారపూ దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చిర్ర లక్ష్మణ్, గంగాధర మధుసూదన్, అర్బన్ మండల అధ్యక్షుడు బాబురావు గంగారం,బాపురపు వంశీ,ఎలగందుల మోహన్, లింగంపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత వైద్య శిబిరం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ వారి డా. మాధురి ఆదిత్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సుమారు 1200 మంది విద్యార్థులకు వారం రోజుల వరకు ఉచిత సేవలను అందిస్తామని డా. మాధురి చెప్పారు. ప్రతిరోజు సుమారు 200 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. రానున్న రోజులలో మరిన్ని ఉచిత సేవలను పట్టణ, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో నలుగురు సిబ్బంది ఉన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం పోచన్నపేట గ్రామానికి చెందిన శ్రీపతి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలిసిన వెంటనే సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాములు యాదవ్ వారి కుటుంబాని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి ఆర్థిక సాయం గా 5000 రూపాయలు అందించారు. ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుదర్శన్ పెద్దకొడుకు, చిన్న కొడుకు నారాయణ , బుడిగ రామచంద్రం, దత్రపులాజర్, కుమ్మరి సత్యనారాయణ, నీల పాపయ్య, కోక్కలకొండ లింగయ్య, నర్సింగా ఎల్లేష్, గడ్డం అచ్చయ్య, శ్రీపతి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## బియ్యం వితరణ,ఆర్థిక సహాయం అందించిన

# బిఆర్ఎస్ నాయకులు

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన నిడిగొండ అండాలు గారు సోమవారం రోజున పరమపదించగా వారి కుటుంబానికి అండగా ఉండి మానవత దృక్పథంతో సేవా గుణంతో వారి కుటుంబానికి తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దే సిద్ధిలింగం 50 కేజీల బియ్యం వితరణ చేశారు.అలాగే జనగామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాశం రాజి రెడ్డి 3500 రూపాయలను వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది.సహకరించిన పెద్దలకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిడిగొండ యాదగిరి,నిడిగొండ రాజు,ఆకుల శ్రవణ్ కుమార్,నిడిగొండ అజయ్, నిడిగొండ సూర్యచందర్,నిడిగొండ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## టీఆర్పీ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు చెరుకూరి మౌనిక,మంద దిలీప్ ల ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.తీన్మార్ మల్లన్న సమక్షంలో పెద్ద ఎత్తున మహిళలు,కార్యకర్తలు పార్టీలో చేరారు.కొత్తగా చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న పార్టీ ప్రకటించిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తోందని పేర్కొన్నారు.పార్టీ లో చేరిన వారిలో కుమార్,బోడ భాస్కర్,గాడిపెల్లి యాకన్న, ముక్క విష్ణు,భాను చందర్, దాసరి సంధ్యా రాణి,భూక్యా విజయ,ఎర్ర సంపత్, మహమ్మద్ రిజ్వాన్,మహేష్ మరియు తదితరులన్నారు.



## చేగుంట లోని ఇంజనీరింగ్ షాప్ లో షార్ట్ సర్క్యూట్ వల్ల ఆస్తి నష్టం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 7 మెదక్ జిల్లా, చేగుంట మండలం, చేగుంట పట్టణ కేంద్రంలోని డిఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ షాప్ లో మంగళవారం సాయంత్రం షాక్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదం వల్ల డి ఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని ముస్తఫా అహ్మద్ ఫైర్ స్టేషన్ కి కాల్ చేసి తెలుపగా వారు వెంటనే వచ్చి ఆస్తి నష్టం జరగకుండా మంటలు ఆర్పినారు. డి ఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ యజమాని ముస్తఫా అహ్మద్ మాట్లాడుతూ సుమారుగా రెండు లక్షల ఆస్తి నష్టం జరిగినదని తెలిపినారు.



## ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్ కుమార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గం.త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి వంగాల శ్రీనివాస చారి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకొని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న పిలుపు మేరకు ఆర్థిక సహాయం చేసిన బాబుసాయిపేట తాజా మాజీ సర్పంచ్ కలగాని శ్రావణ్ కుమార్ వీరితో పాటు ఈ కార్యక్రమంలో నీలాయిగూడెం గ్రామస్తులు సబ్బు బలరాం రెడ్డి,రాగం నాగయ్య,గుర్రం యాదగిరి,బాబుసాయిపేట గ్రామస్తులు గోపగాని మట్టయ్య, గోపగాని చిన్న నరసయ్య,గోపగాని నర్సయ్య మరియు అంజనపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## అపోలో కంపెనీలో అక్రమ బదిలీలపై కార్మికుల ఆవేదన

మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 7 చేగుంట మండలం వడియారం గ్రామంలో గల అపోలో కంపెనీలో కార్మికుల ఆందోళన వారు మాట్లాడుతూ మేము అపోలో కంపెనీలోగత 14 సంవత్సరాలుగా పనిచేస్తున్నాం మా కార్మికుల చెమటతో, మా కష్టంతో ఈ కంపెనీ ఎదుగుదలలో కీలక పాత్ర పోషించారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడు అదే కార్మికులను కంపెనీ మేనేజ్‌మెంట్ అక్రమంగా ఢిల్లీ, రాయపూర్, ముంబై వంటి దూర ప్రాంతాలకు బదిలీ చేస్తోంది.ఇది కేవలం బదిలీ కాదు, ఇది స్థానిక కార్మికులపై దాడి, వారి కుటుంబాలపై దెబ్బ.మన రాష్ట్రంలో పనిచేస్తున్న స్థానిక కార్మికులను ఇలా బదిలీ చేయడం పరిశ్రమ చట్టాలకు విరుద్ధం, మానవతా విలువలకు విరోధం.బదిలీ అంటే శిక్ష కాదు. అది కంపెనీ హక్కు అయితే, న్యాయం కూడా కార్మికుడి హక్కే.మా యూనియన్ బి మ్ స్(భారతీయ మజ్దూర్ సంఘ్) ఈ అన్యాయాన్ని సహించదు.మేము ఇప్పటికే (డి సి ల్ ) లేబర్ అధికారులకు ఫిర్యాదు చేసాము.మా డిమాండ్లు స్పష్టంగా ఉన్నాయి:అక్రమంగా బదిలీ చేసిన కార్మికులను వెంటనే విధిలోకి తీసుకోవాలి.మేనేజ్‌మెంట్ ఈ అన్యాయ నిర్ణయాన్ని రద్దు చేయాలి.భవిష్యత్తులో కార్మికులపై ఇలాంటి చర్యలు చేయరాదని హామీ ఇవ్వాలి.మా ఈ పోరాటం ఎవరి మీదా ద్వేషం కోసం కాదు ఇది కార్మికుల గౌరవం కోసం, వారి కుటుంబ భవిష్యత్తు కోసం.మేము సంభాషణకు సిద్ధం. కానీ బెదిరింపులకు, బలవంతపు బదిలీలకు లొంగం.మన కార్మికుల స్వరమే మా శక్తి. అని అన్నారు ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ నర్సింలు, క్యాషియర్ రాజకుమార్, నవీన్,సురేష్,నర్సింలు, శ్రీనివాస్,కుమార్,కార్మికులు పాల్గొనడం జరిగినది

## నంది వనపర్తి ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో ఉంటా కొంగర లింగం



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల కేంద్రములో సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నందివనపర్తి ఎంపీటీసీ అభ్యర్థి గా కొంగరి లింగం పేరు సోమవారం జరిగిన కాంగ్రెస్ సమావేశంలో నమోదు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో యాచారం మండలం లో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ లాఠీ దెబ్బలకు సైతం తట్టుకున్నారు. మండలంలోనే పెద్ద గ్రామ పంచాయతీ అయిన నంది వనపర్తిలో ఎంపీటీసీ అభ్యర్థిగా 2 సార్లు పోటీ చేశారు. పేదరికం కారణం, దళిత నాయకుడు కావడంతో 2 సార్లు ఓటమి చెందారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి గా ఎంచుకుంటే బరిలో ఉంటానని, ఆయన అన్నారు.నందివనపర్తి గ్రామ ప్రజల సానుభూతి నా పై ఉందని,నమ్మకంతో మండల పార్టీ అధిష్టానానికి నా పేరు ఇచ్చాని, పార్టీకి, పార్టీ నిర్ణయానికి ఎల్లవేళ కట్టుబడి ఉంటానని,కష్ట పడి పని చేస్తూ ముందుకు వెళ్తానని చెప్పారు.



## సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

తిరుమలయపాలెం సెప్టెంబర్ 07 //మన సాక్షి గొంతుక// సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ ప్రజలను కోరారు. ఈరోజు న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల నాయకులు పోటు పెంటయ్య అధ్యక్షతన జరిగిన ఎన్నికల జనరల్ బాడీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి ఇ కార్యక్రమం లొ పాల్గొని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దోపిడివర్గ, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి చిత్తశుద్ధి కలిగిన ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న పార్టీ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అని, ప్రజలను ప్రలోవబెట్టి ఓట్లను దండుకొని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిన వాళ్లు నేడు ఓట్ల కోసం ప్రజలను మోసం చేసే హామీలతో ముందుకు వస్తున్నారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రజలు నమ్మి మోసపోవద్దని అన్నారు. నిస్వార్థంగా, ప్రజల గొంతుగా ఉన్న న్యూడెమోక్రసీ పార్టీ అభ్యర్థులను గెలిపించి, ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల పరిష్కారంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని, సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిని గెలిపించుటకు అమూల్యమైన ఓటు వేసి గెలిపించి, మీయొక్క ఓటును సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల నాయకులు అచ్చా ఉప్పలయ్య, గొర్రెపాటి వీరాస్వామి, పోలేపొంగు నాగయ్య, బ్రాహ్మచారి, పేరం వెంకటేశ్వర్లు, %ంౖ% షబ్బీర్,శ్రీకాంత్, మాగి విజయ్, పట్టాబి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



న్యాయవాదిపై దాడిని నిరసిస్తూఖనిలో

## న్యాయవాదుల ధర్నా

మన సాక్షి గొంతుక గోదావరిఖని గోదావరిఖనికి చెందిన న్యాయవాది గుళ్ళ రమేష్పై కొంత మంది దాడి చేయటాన్ని నిరసిస్తూ సోమవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కోర్టు నుంచి ఖని ప్రధాన చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ నిత్యం న్యాయం కోసం పరితపించే న్యాయవాదులపై పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో బీరు సీసాలతో దాడి చేయడం దారుణమన్నారు. రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడులకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, సంయుక్త కార్యదర్శి ముచకుర్తి కుమార్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, సీనియర్ కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, కార్యవర్గ సభ్యులు పులిపాక రాజ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు బల్మూరి అమరేందర్ రావు, మేడ చక్రపాణి, చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్, గోశిక ప్రకాష్, కోసన శ్రీనివాస్, వేల్పుల అరుణ్ కుమార్ యాదవ్, అవినాష్, వెంకటేష్, సుజాత, రేష్మ, తిలక్ తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల లో సమరానికి సై అంటున్న బిజెపి పార్టీ



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 7 //మన సాక్షి గొంతుక//తిరుమలాయపాలెం మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల లో రాజకీయ వాతావరణం వేడెక్కింది ఈ క్రమంలో భారతీయ జనతా పార్టీ( బిజెపి) ఈసారి బలంగా బరిలోకి దిగుతుందని బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు . మండలంలోని 18 ఎంపీటీసీలు 40 గ్రామపంచాయతీల లో అన్ని స్థానాలకు పార్టీ తరపున అభ్యర్థులను పోటీకి సిద్ధమవుతున్నామని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటికే స్వపక్షం, విపక్షం పార్టీలు గా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు మిత్రపక్షాలను కలుపుకొని పోటీ పోటీలో నిలబడతాయని ఊహగానాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు చాప కింద నీరు లాగా బిజెపి తెరపైకి మేము సైతం ఎన్నికల బరిలో చక్రం తిప్పుతూ ఇప్పుతూ మా క్యాడర్ కూడా బరిలో నిలబెడతామని బలంగా తమ వాదనను వినిపిస్తున్నారు ఈ సందర్భంగా నల్లగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీకి ప్రజాదరణ లభిస్తుందని. మండల వ్యాప్తంగా గ్రామ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు అని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శక పాలన ప్రజల్లో విశ్వాసం పెంచాయి. ఇదే ఉత్సాహంతో తిరుమలాయపాలెం మండలంలో ప్రతి గ్రామంలో బిజెపి అభ్యర్థులు నిలబెడతామని తెలిపారు. స్థానిక సమస్యలు అభివృద్ధిలో లోపం నిధులు దురువినియోగం అంటే అంశాలను ప్రజల ముందుకు తీసుకెళ్తూ గ్రామాల అభివృద్ధి మా లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు గ్రామాల వారిగా మద్దతు బలోపేతం చేస్తూ ఎన్నికల వ్యూహరచనలో నిమగ్నమయ్యారు తిరుమలాయపాలెం మండలం రాజకీయాల్లో బిజెపి ప్రవేశం చురుకుగా మారడం స్థానికంగా చర్చనీయంగా మారింది



## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్: టౌన్ ఏసీపీ రమణమూర్తి

మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని లేకుంటే చర్యలు తప్పవని టౌన్ ఏసీపీ రమణమూర్తి రౌడీషీటర్లను హెచ్చరించారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లకు,చెడు ప్రవర్తన కల్గిన వారిని ఖానాపురం హవెలి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు.నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. రౌడీషీటర్ అనే పదం తమ బిడ్డల భవిష్యత్‌ను ప్రభవితం చేస్తుందని గ్రహించాలని అన్నారు.నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని,ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు.రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని చెప్పారు.అసాంఘిక కార్యక్రమాలు,గొడవలు, దౌర్జన్యాలకు,వివాదాలకు దూరంగా ఉండాలని సూచించారు.రౌడీ షీటర్ల కదలికలపై ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేస్తామన్నారు.పద్ధతి మార్చుకోకపోతే పీడీ యాక్ట్ నమోదుచేస్తామనీ హెచ్చరించారు.గతంలో అసాంఘిక కార్యక్రమాలు,గొడవలు, దౌర్జన్యాలకు పాల్పడుతున్న ఇద్దరిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలు పంపించడం జరిగిందన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అరిగోస పడుతున్న ప్రజలు



మన సాక్షి గొంతుక గోదావరిఖనిగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి కాంగ్రెస్ మోసాలను ఇంటింటికివివరించాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే ్యంగా గులాబీ సైనికులు పని చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరురంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం రామగుండంలోని ఎవి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ అంతర్గాం ముండల ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అరిగోస వడుతున్నారని అన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రైతులను రాజుగా మార్చితే... కాంగ్రెస్ పాలనలో రైతులను రోడ్డు రోడ్డు మీదికు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేపంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కెసిఆర్హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని, ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్కే దక్కుతుందన్నారు. అంతర్గాంను మండలంగా, ఎంపిడిఓ, డిపి పోలీస్ స్టేషన్ కార్యాలయం భవనాల నిర్మాణం చేసింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి, అంతర్గాం మండలాల రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు లక్ష్యంతో 60 కోట్లతో మూర్మూర్ వద్ద లిస్ట్ ఏర్పాటు చేసింది కెసిఆర్ అని గుర్తు చేశారు. లిస్టు ద్వారా 27 ఎట్, 17 ఎట్ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందించఆలోచన కెసిఆర్ హయాంలోనే జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను గ్రామంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ కార్యకర్తలు, అందించాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి అని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర కార్మిక నాయకుడు కౌశిక హరి, గోపు అయులయ్య యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ కార్పొరేటర్ కౌశిక లత, కోల సంతోష్ గౌడ్, మట్ట లక్ష్మి, బండారి ప్రవీణ్, ధరణి రాజేష్, కొలిపాక మధుకర్ రెడ్డి, ధర్మాజీ కృష్ణ, నందెల మల్లయ్య, కొల్లూరి సతీష్, రాములు, రమణ రెడ్డి, జెవి. రాజు, పర్లపల్లి రవి, నిమ్మరాజుల రవి, తుంగపిండి సతీష్,

# మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం అక్టోబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది,జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆయన యొక్క సహచర మంత్రి అయిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. దళిత సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పైన చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలను మంత్రి పొన్నం ప్రభాకర్, వెనక్కి తీసుకొని వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుతున్నాం. ఇటు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, డైరెక్టర్ జేరిపోతుల కొమరయ్య, పట్టణ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్, తిరుపతి రెడ్డి, చెవులమద్ది గంగాధర్, సుద్దాల శేఖర్, సిరికొండ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాకరవాయి ఎంపీటీసీ రేసులో కాంగ్రెస్ పార్టీలో జోరు మీదున్న కార్యకర్తలు.

తిరుమలాయపాలెం అక్టోబర్ 7 //మన సాక్షి గొంతుక//మండల పరిధిలోని కాకరవాయి గ్రామం రాజకీయ వాతావరణం ప్రస్తుతం వేడెక్కింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల హెూరులో ఈసారి ఎంపీటీసీ పదవిపై గ్రామంలో పలువురు ఆశావాకులు బరిలో నిలవడానికి సన్నాహాలు చేస్తున్నారు. పార్టీ ఆధ్వర్యంలో పేర్ల పరిశీలన జరుగుతుండగా ఎవరికి టికెట్ దక్కుతుందో అనే ఆసక్తి గ్రామ రాజకీయ వర్గాల్లో నెలకొంది. కాకరవాయి గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో జిల్లా కేంద్రం నుంచి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ల సమక్షంలో ఎంపీటీసీ బరిలో పలువురు ఆశావాహులు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు ఎంపీటీసీ బరిలో కొంతమంది యువత నేను సైతం అంటూ తమ పేర్లను నమోదు చేయించుకున్నారు అలాగే గ్రామంలో సుదీర్ఘ అనుభవం ఉన్న పార్టీ కోసం కష్టపడుతూ పార్టీ నేను నమ్ముకొని పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు కూడా ఆశావాహులుగా తమ పేరును అధిష్టానం వద్ద ఉంచినారు. గ్రామస్థాయి నుంచి పార్టీకి సుదీర్ఘ సేవలందించిన యువ కార్యకర్తలతో పాటు వృద్ధ రాజకీయ నాయకులు కూడా ఈసారి అవకాశాన్ని గట్టిగా ఆశిస్తున్నారు. ఈ సమయంలో ఎంపీటీసీ బరులో నిలవడానికి సిద్ధంగా ఉన్నారు వీరందరూ అధిష్టానం మనసు గెలిచి ఎంపీటీసీ అనేది ఆలోచించవలసిన విషయమే చివరిగా అధిష్టానం మనసు గెలిచేది ఎవరో త్వరలో తేలనున్న నేపథ్యంలో ఎవరిని అదృష్టం వరిస్తుందో అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రామ సహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్, బోడ మంజిలాల్, గుర్రాల శ్రీనివాసరెడ్డి, కాకరకాయ కాంగ్రెస్ కార్యకర్తలు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, పి వెంకట్ రెడ్డి, ఉప్పునూతల నాగేశ్వరరావు మోరపాక నాగయ్య, తవడబోయిన కృష్ణ,అనుగంటి కృష్ణ ,గూడూరు ఉపేందర్,, గూడూరు ఉమామహేశ్వరరావు, గుండాల ఎల్లయ్య,జి మహేష్, నల్లగట్టు ఎల్లయ్య, కొలిశెట్టి వెంకటేశ్వర్లు, గుండెబోయిన శ్రీశైలం, ధర్మపురి ముత్తయ్య, గుండెబోయిన ముత్తయ్య, గుండాల లింగయ్య, తదితరులు పాల్గొన్నారు



# త్రూటిలో తప్పిన రోడ్డు ప్రమాదం

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు అక్టోబర్ 07, చేగుంట మండల పరిదిలోని అనంతసాగర్ గ్రామంలో రోడ్డు మధ్యలో శివాజీ విగ్రహం కోసం ఏర్పాటుచేసిన గద్దె ఉండడం వల్ల పలుమార్లు ఇక్కడ రాకపోకలకు,ఇబ్బందులు జరగుతున్న చాలాసార్లు ప్రమాదలు జరగిన, పాటించుకొనే నాధుడు లేడు, ఎలక్షన్స్ అప్పుడు బిజెపి అభ్యర్థి నేను గెలుస్తే విగ్రహం ఇప్పిస్తా అని మాట ఇచ్చిన ఇప్పటి వరకు అది అమలు కాలేదు, తాజాగా గ్రామ నివాసి మంగలి భరత్ అనే వ్యక్తి హెూండా సిటీ కారును చేగుంట వైపు తిప్పగా అదుపుతప్పి అక్కడే బస్ కోసం వెయిట్ చేస్తున్న మహిళలపై దూసుకుపోయింది, తృటిలో ప్రమాదం తప్పి కారు బస్టాండ్ కు డికొనడం జరిగింది, అక్కడే ఉన్న మహిళలకు స్వల్ప గాయాలు కాగా,వారిని చికిత్స నిమిత్తం చేగుంట ఆస్పత్రికి తరలించారు, ఇట్టి విషయమును పలుమార్లు గ్రామ సర్పంచ్ కి చెప్పిన పట్టించుకోలేడు అని గ్రామస్తులు చెప్పారు,ఇది ఇలా ఉండగా బిజెపి ప్రభుత్వం గెలిచాక గ్రామానికి శివాజీ విగ్రహం ఇప్పిస్తానని మాట ఇచ్చిన ఎంపీ రఘునందన్ రావు గెలిసి సంవత్సరాలు దాటిన విగ్రహం జాడ లేకపోవడంతో ఆ విగ్రహ గద్దెను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు



# ఎన్నికల బహిష్కరణ దిశగా పెద్దఎల్లాపురం గ్రామం ప్రజలు

గంగారం అక్టోబర్ 07( మన సాక్షి గొంతుక)రాష్ట్రంలో స్థానిక ఎన్నికల నిర్వహణకు నగారా మోగింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ప్రధానమైన జడ్పీ చైర్మన్, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు స్థానాలకు రిజర్వ్వేషన్లు ఖరారయ్యాయి. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో సైతం జారీ చేసింది. గంగారం మండలం కోమాట్లగూడెం గ్రామపంచాయతీ నందు1364 ఓట్ల గాను పెద్దఎల్లాపురం గ్రామం నందు 450 ఓట్లు ఉన్నాయి నాలుగు వార్డులు ఈ గ్రామానికి ఉన్నప్పటికీ ఒక్క వార్డులో రిజర్వేషన్ రాకపోవడంతో గ్రామంలోని ప్రజలందరూ ఓట్లని బహిష్కరిస్తున్నట్టు తీర్మానం చేసుకున్నారు.జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యను బట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలి కానీ మమ్మల్ని ఓటు వేసే యంత్రాలుగానే వాడుకుంటున్నారని ఇకనైనా మాకు ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతి నిధులుగా ఎన్నికయ్యే అవకాశాలు కల్పించాలని ఎమ్మార్వోకి వినతి పత్రం అందించిన పెద్దఎల్లాపురం గ్రామస్తులు

# టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు టిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి తేళ్లూరి రమేష్ ల ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాయకులు టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న వారికి ఖండాలు కప్పి ఆహ్వానించారు. అందులో మరీదు శ్రీను,మరీదు వెంకటి,బానోత్ వెంకటేశ్వర్లు,మోర్ల రమేష్,మంద వెంకయ్య, మోర్ల మురళి మరియు గోపి, ఎరుకల శ్రీను తదితరులు.ఈ కార్యక్రమలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేబ్రోలు మల్లికార్జున రావు,మాజీ జడ్పిటిసి సభ్యులు బానోతు కొండ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యరాజ్యసమితి సమావేశాలకు

# పెద్దపల్లి ఎంపీ



మన సాక్షి గొంతుక గోదావరిఖని ఐక్యరాజ్యసమితి సమావేశాలకు పెద్దపల్లి ఎంపీపెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ న్యూయార్క్లో జరిగే ఐక్యరాజ్యసమితి 80వ సర్వసభ్య సమావేశాలకు హాజరయ్యేందుకు అమెరికా వెళ్లారు. లోక్సభ సచివాలయం నిర్ణయం ప్రకారం, భారత్ నుంచి అనధికార ప్రతినిధులుగా 31 మంది ఎంపీలను ఈ సమావేశాలకు పంపనున్నారు. ఈ సమావేశాల్లో దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై చర్చించనున్నారు. ఎంపీ వంశీకృష్ణ వివిధ దేశాల ప్రతినిధులతో భేటీ అయి, ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి, విద్య, పర్యావరణ సమస్యలు, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపై చర్చించనున్నారు. తెలంగాణకు ఈ గౌరవప్రదమైన వేదికపై ప్రాతినిధ్యం దక్కింది.